క్లుప్తంగా

నేడు యువజన సాంస్కృతిక పోటీలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కళా భవన్‌లో బుధ వారం జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్.శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూపులవారీగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, ఇంగ్లిష్ లేదా హిందీలో వక్తృత్వ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. కబడ్డీలో ఇద్దరు బాలురు, బాలికలను ఎంపికచేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లుని తెలిపారు. 15–29 ఏళ్ల యువత పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీల్లో మొదటిస్థానంలో నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

స్టేడియం మైదానంలో పారిశుద్ధ్య పనులు



జడ్చర్ల టౌన్: పట్టణంలోని స్టేడియం మైదానంలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. నాలుగు రోజుల క్రితం మైదానంలో జరిగిన మ్యూజికల్ నైట్ సందర్భంగా చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ కారణంగా పాదాచారులకు ఇబ్బంది కలగడంతో సమస్యను వార్డు కౌన్సిలర్ సతీష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన చైర్‌పర్సన్‌కు తెలియజేయడంతో సిబ్బందితో శుభ్రం చేయించారు. ఆమెతో పాటు వార్డు కౌన్సిలర్ లత, బీఆర్ఎస్ నాయకులు రాంమోహన్ పాల్గొన్నారు.

ఎంఎండీకే కిట్ల అందజేత



జడ్చర్ల టౌన్: బోదక వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి శ్వేత సూచించారు. మంగళవారం మండలంలోని గంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన బోదక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యశిబిరంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. లింఫాటిక్ ఫైలేరియాసిస్‌తో బాధపడుతున్న రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, డ్రైడే, ఫ్రైడే పాటించాలన్నారు. అనంతరం శరీరాన్ని శుభ్రపరుచుకునే విధానాన్ని డెమోన్‌స్ట్రేషన్ ద్వారా చూయించారు. కార్యక్రమంలో భాగంగా మేనేజ్‌మెంట్ డిస్‌ఫిగర్‌మెంట్ కిట్లను అందజేశారు. సమావేశంలో సబ్‌యూనిట్ అధికారి రమేస్, గంగాపురం పీహెచ్‌సి వైద్యాధికారి డా. సమత, వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో మంగళవారం తెలంగాణ జమియతుల్ ఖురేష్, మహబూబ్‌నగర్ జిల్లాశాఖ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్ర జమియతుల్ ఖురేషి అధ్యక్ష.కార్యదర్శులు మొయిజ్ బాబు చౌదరి, ఫరీదుద్దీన్ ఖురేషి, ఉపాధ్యక్షుడు జానిమియాతోపాటు జిల్లాశాఖ అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్ ఖురేషి, ప్రధాన కార్యదర్శి ఖాజాపాష, సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ ఖురేషి, ఈసీ సభ్యులు మహబూబ్, వాహెద్ ఖురేషి, గౌస్‌తోపాటు 200 మంది మైనార్టీ యూత్ సభ్యులు జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు అన్వర్‌పాష నేతృత్వంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంత్రికి వినతిపత్రం అందజేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మిడ్జిల్: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సింహులు, వెంకటయ్య, రమేష్, విజయ్‌కుమార్, శ్రీనువాసులు, జానకమ్మ, ప్రభావతి, శ్రీశైలం, రవి శంకర్, కోట్యా, అనురాధ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కోయిల్‌కొండ: మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బుధవారం కలెక్టర్ వెంకట్రావ్, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిలు పాల్గొననున్నట్లు ఎంపీపీ శశికళ భీంరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని డివైడర్ మధ్యలో లైటింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన, తహసీల్దార్ కార్యాలయ మరమ్మతులను ప్రారంభించనున్నారు. అనంతరం రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

సావిత్రీబాయి మార్గంలో నడవాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పీయూ అకాడమిక్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ రాకిషన్ హాజరయ్యారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గిరిజ, ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి, కృష్ణయ్య, ట్రస్మా అధ్యక్షుడు ప్రభాకర్, అర్జున్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. బీసీ ఉపాధ్యాయ సంఘం, జీవీఎస్ సంఘం, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): మలి దశ తెలంగాణ ఉద్యమానికి కళాకారులు ఊపిరి పోశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలోపాటలు, సాంస్కృతిక, భజన, నృత్యాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సిములు, వైస్ చైర్మన్ గణేష్, తెలంగాణ ఉద్యమ కళాకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాల్‌చందర్, కార్యదర్శి క్యాతూర్ శివన్న పాల్గొన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకులను బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గం ఇన్‌చార్జీ బాలవర్దన్‌గౌడ్ ఘనంగా నిర్వహించారు.

గండేడ్: మండలంలోని పగిడ్యాల్, వెన్నాచేడ్, గండేడ్లలో పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు.

హన్వాడ: మండల కేంద్రంలోని డిఎవరెస్ట్ టాలెంట్ స్కూల్‌లో మంగళవారం జ్యోతిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్ జీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కోయిల్‌కొండలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని క్లాక్‌టవర్ చౌరస్తాలో గల సావిత్రీబాయి పూలే విగ్రహానికి బీసీ సంఘం నాయకులు గోనెల శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కావలి కృష్ణయ్య, శ్రీరాములు, కొండన్నలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహమ్మదాబాద్: మండల పరిధిలోని చౌదర్‌పల్లి, మొకర్లాబాద్, మహమ్మదాబాద్ గ్రామాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల ఆశ్రమ పాఠశాలలో సాయిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

చిన్నచింతకుంట: సావిత్రీ బాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అప్పంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు.

జడ్చర్ల టౌన్: మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో బీసీసేన ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

అడ్డాకుల: స్థానిక బస్టాండ్ ఆవరణలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ రంగన్నగౌడ్ ఉన్నారు.

మిడ్జిల్: సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం అంబేద్కర్ భవనం వద్ద అఖిల పక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ శశిరేఖా, ఎస్ఐరామ్‌లాల్‌నాయక్, ఎంపీటీసీ గౌస్, బుచ్చయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా క్రిష్టియన్‌పల్లి శివారులోని డబుల్ బెడ్రూం కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు మంత్రి హాజరయ్యారు.



కౌకుంట్లలో పొలైట్ మోడల్ స్కూల్‌లో..



క్లాక్‌టవర్ కూడలిలో సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు



దేవరకద్రలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బీజేపీని బలోపేతం చేయాలి



మూసాపేటలో మాట్లాడుతున్న అసెంబ్లీ ప్రభారి రంగారెడ్డి

అడ్డాకుల: గ్రామాల్లో బూత్ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని ఆ పార్టీ అసెంబ్లీ ప్రభారి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మూసాపేట మండల కేంద్రంలో కిసాన్ మోర్చా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నంబి రాజుతో కలిసి రంగారెడ్డి పాల్గొన్నారు. అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల నాయకులు సమావేశానికి హాజరయ్యారు. గ్రామాల్లో పార్టీని పటిష్ఠం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణను నాయకులు చర్చించారు. క్షేత స్థాయిలో పార్టీ బలోపేతం కావాల్సిన అవసరముందని తెలిపారు. బూత్ కమిటీలు కీలకంగా పని చేస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు సాధ్యమవుతుందని అన్నారు. కాగా ఈనెల 7వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బూత్ కమిటీలతో మాట్లాడనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాలనర్సింలు, పార్టీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు తిరుపతిరెడ్డి, మున్నూర్ రమేష్, గట్టు మల్లేష్, వెంకట్‌సాగర్, వేగనాథ్, బుచ్చన్నయాదవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మహాపాదయాత్ర

భూత్పూర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహాపాదయాత్రను డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. మొదట సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీలోని సిద్దాయిపల్లి వద్ద నిర్మించి ఇళ్ల పంపిణీలో అర్హులకు అందలేదని కోరుతూ భూత్పూర్ చౌరస్తా నుంచి కలెక్టర్ వరకు పాదయాత్రగా వెళ్లారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర నాయకులు మహ్మద్ సాదిక్, జిల్లా నాయకులు గోవర్ధన్‌గౌడ్, కేసీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్వర్ పాష, రాంరెడ్డి, సంజీవరెడ్డి, హర్యానాయక్, సంజీవ్‌రెడ్డి, వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిర్మలాపురాన్ని చింతకుంటలో కొనసాగించాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న తిర్మలాపురం గ్రామస్తులు

చిన్నచింతకుంట: మండలంలోని తిర్మలాపురం గ్రామాన్ని చిన్నచింతకుంటలోనే కొనసాగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తు మంగళవారం తహసీల్దార్ సువర్ణ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచు బాల్‌చందర్, పుట్ట అంజయ్య, ధనుంజయ, మహేందర్‌లు మాట్లాడుతూ తిర్మలాపురం గ్రామం చిన్నచింతకుంట మండలానికి కిలోమీటర్ దూరంలో ఉందన్నారు. ఈ గ్రామాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన కౌకుంట్ల మండలంలో కలిపి గ్రామస్తులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కుర్వ రాములు, టి మధుసూదన్, కురుమూర్తి, లక్ష్మినారాయణ ఉన్నారు.

కంటి వెలుగుపై విస్తత ప్రచారం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం అధికారులతో సమీక్షించారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు కేసీ నర్సింహులు, దోరేపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ వెంకట్రావ్

జడ్చర్ల: విద్యారంగంలో రోజురోజుకు వస్తున్న మార్పులకనుగుణంగా సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పోలేపల్లి సెజ్‌లోని ఎస్‌వీకేఎం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో గ్రంధాలయం, ప్రయోగశాలలు, ఆర్ట్ స్టూడియోలను ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో డాన్స్ స్టూడియో, కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, ఇండోర్ ప్లే గ్రౌండ్, అవుట్‌డోర్ ప్లే గ్రౌండ్, నర్సింగ్ స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్ నగరాజ్, ప్రిన్సిపాల్ ఏబీ నేజర్ పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

నవాబుపేట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని జంగమయ్యపల్లి గేట్ సమీపంలోని రోడ్డులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పట్టుకొని టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. కాగా మండల సరిహద్దు చెన్నవెల్లికి చెందిన యజమాని అక్కడి వాగులో నుంచి ఇసుకను కొందుర్గుకు తరలిస్తుండగా అడ్డుకున్నట్లు ఆయన వివరించారు. ఈ సంఘటనలో టిప్పర్‌ను సీజ్ చేశామని ఆయన తెలిపారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఎంఈఓ ఎం.జయశ్రీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ ఉన్నత పాఠశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన యాత్రను ప్రారంభించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రాంతీయ అధికారి, కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణా పుస్తక పరిక్రమలో భాగంగా విద్యార్థులకు చిత్రకళా, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్, లిటిల్ స్కాలర్స్ కరస్పాండెంట్ జలజం అరుంధతీరాయ్, కార్యక్రమ సంయోజకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, లుంబిని పాఠశాల అధినేత కె.లక్ష్మణ్‌గౌడ్, వల్లభాపురం జనార్దన్, ఖాజా మైనద్దీన్, బాదేపల్లి వెంకటయ్య, సృజామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ పత్తిపాక మోహన్

ఎల్‌ఓసీ పత్రం అందజేత



చిన్నచింతకుంట: మండల కేంద్రానికి చెందిన రిషిక ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌ల ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ మేరకు చికిత్స నిమితం ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి వచ్చిన రూ.2.5లక్షల ఎల్ఓసీ పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితాయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచు మోహన్‌గౌడ్, ఉపసర్పంచు లక్ష్మన్, గ్రామస్తులు రవి, యాకూబ్, ఎర్రన్న, రాజు ఉన్నారు.

ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తాం



నూతన లగ్జరీ బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: భవిష్యత్తులో ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపోకు కేటాయించిన రెండు నూతన సూపర్ లగ్జరీ బస్సులను మంగళవారం బస్టాండ్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ.నర్సింలు, వైస్ చైర్మన్ గణేష్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్‌యాదవ్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిపో మేనేజర్ సుజాత, ఆర్‌టీఓ నరేష్‌కుమార్, డీఎస్పీ మహేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..

అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు సహకరించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాను మరింత అభివృద్ధి చేయడంలో ఉద్యోగులు పూర్తి సహకారం అందించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ కోరారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌గోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం కేకు కట్ చేశారు. అదేవిధంగా కొత్త కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ వెంకట్రావ్‌తో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌బయోమెట్రిక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు తేజాస్ నందులాల్‌పవార్, సీతారామారావు, ఏఓ శంకర్, ఎస్‌ఐసీ అధికారి మూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాటల పోటీల్లో శ్యామల ప్రతిభ



మెమొంటో అందుకుంటున్న శ్యామల

స్టేషన్ మహబూబ్‌నగర్: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని విజ్ఞాని దర్శని ఆధ్వర్యంలో మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియంలో ఉమెన్ టీచర్స్ ఫెస్ట్ రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సంగీత ఉపాధ్యాయురాలు కె.శ్యామల ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆమెకు రాష్ట్ర మహిళా కమిషనర్ కృష్ణకుమారి, ప్రముఖ గాయకులు జయరాజ్, భూదేవి తదితరులు మెమొంటో, నగదు పారితోషికం అందజేశారు. విజేతగా నిలిచిన శ్యామలను సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఉన్నతాధికారులు, జిల్లాకు చెందిన కవులు, గాయకులు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఉద్యమించాలి

బాలానగర్: బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రాజు మాదిగ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల 11 వ తేదిన బెంగుళూరులో జరిగే జాతీయ మహాసభలకు మాదిగలు అధిక సంఖ్యలో వచ్చి పోరాటస్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెంటనొల్ల నర్సింహ, రాజు మాదిగ, విష్ణువర్దన్, జగన్, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు శిక్షణ తరగతులు

హన్వాడ: కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కె.గోపాల్ విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని మాదారంలో సీపీఎం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు.కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మయ్య, రాములు, చిన్నయ్య, ర్యాకమయ్య, బుచ్చయ్య, మొగులయ్య, అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన సీపీఐ నాయకులు

నర్సరీ పనుల పరిశీలన



కోయిల్‌కొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులను ఇచ్చిన గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ జయరాములు అన్నారు. మంగళవారం మండలంలోని లింగల్‌చేడ్, మోదీపూర్‌లలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. అనంతరం లింగల్‌చేడ్‌లోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని ఆరాతీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

కొల్లూర్‌లో గురుపూజ



నవాబుపేట: గురుబోధ తీసుకోవడంతో మానవుని జన్మ సార్థకం అవుతుందని అచలగురు, సాహితివేత్త భాస్కర్ యోగి, నాగుల వెంకటేషంలు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లూరులో అచలానంద గురుస్వాముల సేవా సమితి బ్రహ్మానందచార్యుల ఆధ్వర్యంలో గురుపూజ నిర్వహించారు. అనంతరం నిర్మాలనంద స్వాముల పాదపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘు, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, మాజీ సర్పంచ్ రాజు, కృష్ణయ్య, పాండురంగాచారి, సాయిలు, రమేష్, సత్యం, అంజయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన రాష్ట్ర ఇంజనీరింగ్ డిపార్ట్ మెయింటెనెన్స్ అండ్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖకు చెందిన నూతన క్యాలెండర్, డైరీని మంగళవారం కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ ఈఈ స్వామి ఆవిష్కరించారు. ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా రవాణ మార్గం ఉండాలని ఈఈ స్వామి అన్నారు. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళి, వెంకటరెడ్డి, నారాయణ, రాములు, పుల్లయ్య పాల్గొన్నారు.

గిరిజనతండా రోడ్ల పరిశీలన



మహమ్మదాబాద్: మండల పరిధిలోని మంగంపేట్‌తండా, షేక్‌పల్లి, ఇతరతండాలకు రోడ్డు వేసేందుకు మంగళవారం ఆర్‌అండ్‌బీ అధికారులు సర్వేలు చేపట్టారు. డీఈ సత్యానందం ఆధ్వర్యంలో మంగంపేట్‌తండాతోపాటు మండల వ్యాప్తంగా అన్ని తండాలను పరిశీలించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



దేవరకద్ర రూరల్: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని తహసీల్దార్ జ్యోతి, ఎస్ఐ భగవంత్ రెడ్డిలు అన్నారు. జీన్గురాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కార్క్‌బాల్ క్రికెట్ టోర్నీని మంగళవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీ తిరుపతయ్య, ఉపసర్పంచ్ నాగరాజు, నిర్వహకులు పాల్గొన్నారు.